నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

బుధవారం 1 నవంబర్ 2023 | WEDNESDAY, NOVEMBER 1, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు PAGES : 12









# జయహో! కేసీఆర్

## జన జాతరను తలపించిన సీఎం కేసీఆర్ సభలు

- తొలి దఫాలో ఎనిమిది నియోజకవర్గాల్లో పూర్తి
- అన్నిచోట్లా గులాబీ దళపతి ప్రసంగానికి అనూహ్య స్పందన
- కృష్ణపట్టెలో ప్రజల బ్రహ్మరథం
- దేవరకొండలో దండుకట్టిన గిరి'జనం'
- బీఆర్ఎస్ గెలుపుతోనే అభివృద్ధి అని కేసీఆర్ పిలుపు

నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్31(నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోరుతూ కేసీఆర్ పాల్గొన్న అన్ని ప్రజా ఆశీర్వాద సభలు సూపర్ సక్సెస్ అయ్యాయి. పక్షం రోజుల్లో మొత్తం ఎనిమిది నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థుల పక్షాన కేసీఆర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అన్నిచోట్లా ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి కేసీఆర్, బీఆర్ఎస్‌పై తమ అభిమానాన్ని చాటారు. గత నెల 16వ తేదీన భువనగిరి నియోజకవర్గంలో సీఎ కేసీఆర్ ప్రచారం మొదలైంది. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన తొలి ప్రచార సభ విజయవంతమైంది. భువనగిరిలో ప్రశాంతమైన వాతావరణం బీఆర్ఎస్‌తోనే సాధ్యమైందని, మరోసారి శేఖర్‌రెడ్డిని గెలిపిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత తనదని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. అదే స్ఫూర్తితో 26న మునుగోడులో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

మిగతా 7లో...



మిర్యాలగూడ ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున హాజరైన జనం



బొమ్మలరామారం : చౌదర్‌పల్లిలో ఎన్నికల ప్రచారంలో ప్రజలకు నమస్కరిస్తున్న బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

# బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి

- దేశానికే ఆదర్శంగా రైతు బంధు, దళిత బంధు
- ధాన్యం ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రగామి
- సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు శ్రీరామరక్ష
- బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత
- బొమ్మలరామారం మండలంలో ఎన్నికల ప్రచారం

2 లో.

# రైతు గోస తీర్చిన పార్టీ బీఆర్ఎస్

3 లో.

- 24 గంటల కరెంట్, పుష్కలంగా సాగునీటితో పండుగలా వ్యవసాయం
- రైతు బంధు, రైతు బీమా దేశానికే ఆదర్శం
- వెంటిలేషన్‌పై ఉన్న పార్టీ కాంగ్రెస్
- రైతుబంధును ఆపాలని చూస్తే ప్రజలే బుద్ధి చెప్పారు : బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి
- కాంగ్రెసోళ్ల మాయమాటలను ప్రజలు నమ్మరు : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- రాజకీయ వ్యభిచారులుగా కోమటిరెడ్డి బ్రదర్స్ : బీఆర్ఎస్ నాయకులు బూడిద భిక్షమయ్యగౌడ్, చింతల వెంకటేశ్వర్‌రెడ్డి



భువనగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, నాయకులు బూడిద భిక్షమయ్యగౌడ్, చింతల వెంకటేశ్వర్‌రెడ్డి